Published in Telugu One on March 4, 2009

# అమెరికాలో మూడో తెలుగు కూటమి



North America Telugu Society
NATS
ఉత్తర అమెరికా తెలుగు సంఘం



తానా, ఆటా... ఇప్పుడు నాట్స్ (నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ). వంద సంవత్సరాలకు పైగా అమెరికాతో అనుబంధాన్ని కలిగి ఉన్న మన తెలుగువారికి చేదోడు వాదోడుగా ఉండే ఉద్దేశ్యంతో ఏర్పడిన మరో జాతీయస్థాయి తెలుగు సంఘం - నాట్స్ (North America Telugu Society).తమ సంస్థ తానాకో, ఆటాకో వ్యతిరేకం కాదని, అలాగే పోటీ కూడా కాదని, అమెరికా, కెనడాలలో ఉన్న తెలుగువారి ఉద్దేశ్యాల, అవసరాల కోసం ఏర్పడిన సంస్థ నాట్స్ అని ఈ సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ శ్రీ రణకుమార్ నాదెళ్ళ తెలియజేశారు.

గ్లోబలైజేషన్ కారణంగా, 'లాండ్ ఆఫ్ ఆపర్చునిటీస్'గా గుర్తింపు పొందిన అమెరికాలో సుమారు '7' లక్షలకు పైగా ఉన్న తెలుగు వారి నిజ జీవితంలో వాస్తవంగా తలెత్తే అనేకానేక అవసరాలకు, సమస్యలకు అండగా నిలబడాలనే ఉద్దేశ్యంతో గత 40 సంవత్సరాలుగా జరుగుతున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయని, ఆ దృష్ట్యా పనిచేసే సంస్థలు కరువవుతున్నాయని, ఈ లోటును పూడ్చే ప్రధాన ఉద్దేశ్యంతోనే తన సంస్థ స్థాపన జరిగిందని డా॥రణకుమార్ తెలియజేశారు.

అమెరికాకు అనేక ఆశలు, ఆశయాలతో వస్తున్న యువత నుంచి, దశాబ్దాల తరబడి అమెరికాలో ఉంటున్న తెలుగు కుటుంబాల వరకు మన తెలుగు సంస్కృతిని, భాషను కాపాడుకోవాలనే కోరిక బలంగా ఉందని, అలాగే మన తెలుగువారికో ప్రత్యేకత ఉండాలనే తపన ఉందని, ఆ లక్ష్యసాధన దిశగా తమ సంస్థ పని చేస్తుందని తెలియజేశారు.

నిబద్ధతతో కూడిన సేవా కార్యక్రమాలలో విపరీతమైన అనుభవం ఉన్న అనేక మంది వ్యక్తులు, సంస్థల సహాయసహకారాలు తమ సంస్థకు లభించటం తమ అదృష్టమని తానా, ఆటా వంటి సంస్థలలో ఉన్న మంచి ఉద్దేశ్యాలు, లక్ష్యాల కోసం తాము కూడా పాటుపడతామని, సభ్యుల నమోదు దగ్గరనుంచి, సభ్యత్వం ద్వారా వసూలయ్యే మొత్తం వరకు తమ సంస్థ పూర్తి పారదర్శకత పాటిస్తుందని, ఇలాంటి విషయాలలో జరిగే అవకతవకలకు తాను వ్యతిరేకమని తెలియజేశారు.

శ్రీ ఆలపాటి రవి, శ్రీ రవి కోనేరు, శ్రీ వీరయ్య చుండు, శ్రీ రామకృష్ణ లక్కంసాని, శ్రీ నాగభూషణం పొట్ల, శ్రీ మధు కొర్రపాటి, శ్రీ మల్లిఖార్జునరావు చలసాని, శ్రీ శ్రీనివాస్ లావు, శ్రీ నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, శ్రీ మురళి సజ్జ, శ్రీ శ్రీనివాస్ కోనేరు, శ్రీ శ్రీనివాస్‌రావ్ కొడాలి (మిచిగాన్), శ్రీ విష్ణు వీరపనేని, శ్రీ ధృవచౌదరి నాగండ్ల, శ్రీ శేషుబాబు మరియు శ్రీ శ్రీధర్ తాలంకి లాంటి ప్రముఖులెందరో, తమ సంస్థ ఉద్దేశ్యాలు నచ్చి వ్యవస్థాపక మెంబర్లుగా ఉండటం సంస్థకు శుభసూచకంగా భావిస్తున్నానని తెలియచేసారు.

ఫ్లోరిడాలో జులై 2 నుంచి 4 వరకు తెలుగు సంబరాలను భారీ స్థాయిలో జరపనున్నామని, ఈ సంబరాలు ఇంతవరకు అమెరికాలో జరిగిన అనేక తెలుగు వేడుకలకు భిన్నంగా ఉండనున్నాయని, ఈ కార్యక్రమాలు ఓర్లాండోలోని ఆరెంజ్ కంట్రీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామని రణకుమార్ తెలియజేసారు.

అమెరికా తెలుగు సంబరాలు Orlando, Florida July 2 - 4, 2009

అతిరథమహారథులు ఎందరో భారతదేశం నుండే కాక, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న తెలుగువారు ఎందరో ఈ కార్యకక్రమాలకు హాజరు కానున్నారని, సినీ, ఆధ్యాత్మిక, వ్యాపార, రాజకీయ, క్రీడా రంగాలనుంచి అనేక మంది హాజరు కానున్న ఈ వేడుకలను జయప్రదం చేయాలని రణకుమార్ తెలుగు ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఈ సంబరాల నిమిత్తం జరిగిన మొట్టమొదటి ఫండ్ రైజింగ్‌లో రికార్డు స్థాయిలో రెండు లక్షల యాభై వేల డాలర్లు వసూలవటం ఒక విశేషంగా చెప్పుకోవచ్చు. కొత్తగా ఏర్పడబోతున్న నూతన సంస్థకి ఈ స్థాయిలో విరాళాలు రావడం ఇదే మొదటిసారి.ఉదారంగా పెద్దమొత్తంలో విరాళంగా ఇచ్చిన శ్రీ ప్రవీణ్ మోటూరు, శ్రీ శివచౌదరి చెన్నుపాటి, శ్రీ ఫణి రామినేని, శ్రీవేణు కోడూరు, శ్రీ విజయ్ వెనిగళ్ల, శ్రీ రవి ఆచంట, శ్రీకృష్ణ అడుసుమల్లి, శ్రీ విజయ్ గన్నె, శ్రీశ్రీనివాస్‌చుండు, శ్రీ ప్రసాద్ తాళ్ళూరిలకు డాక్టర్ రణకుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.